# మరణము సమీపించినప్పుడు

## చదువుటకు నియమించినవి #27

VI. మూడవ పస్కా నుండి యేసు బేతనియకు వచ్చువరకు (కొనసాగింది).

S. యెరూషలేముకు చివరి ప్రయాణం (కొనసాగింది).

8. తన శిష్యులకు ముందు హెచ్చరికలు – రాబోవు తన మరణాన్ని గూర్చి (మత్తయి 20:17–19; మార్కు 10:32–34; లూకా 18:31–34).
9. దాసులై యుండుటను గూర్చి – ఆయన శిష్యులకు ఉపదేశము (మత్తయి 20:20–28; మార్కు 10:35–45).
10. బర్తమయిని/అతని సహచరుని – అంధత్వాన్ని బాగుచేయడం (మత్తయి 20:29–34; మార్కు 10:46–52; లూకా 18:35–43).
11. జక్కయ్యను దురాశనుండి రక్షించడం (లూకా 19:1–10).
12. తన శిష్యులను చక్కదిద్దుట – మినాలను గూర్చిన ఉపమానం (లూకా 19:11–27).

## పరిచయం

ఒక వారంలోపున చనిపోతావని నీకు నిశ్చయంగా తెలిసియున్నట్టయితే, నీవు ఎలాగు స్పందిస్తావు?[1] భయాందోళనతో నిశ్చేష్టుడవై ఏమీ చేయక స్తంభించి పోతావా? స్వయం సానుభూతిలో మునిగి తేలుతూ ఉంటావా? స్నేహితులు, బంధువులు నీ చుట్టు మూగి నిన్ను ఆదరించుతూ ఉండాలని కోరుకుంటావా?

యెరూషలేమునకు ప్రభువువారి చివరి ప్రయాణంలో మనం కొన్ని పాఠాలలో ఆయనతో కూడా ఉన్నాం. ఈ పాఠంలో, ఆ ప్రయాణం ముగిసిపోతుంది. చివరి కొద్ది మైళ్లు ఆయన నడుస్తూ ఉండగా, ఆయన మరణం తనకు కేవలం కొద్ది రోజుల్లోనే ఉందన్న బాధాకరమైన విషయాన్ని గుర్తించారు (మత్తయి 20:17–20). సిలువకు సమీపిస్తున్న ఈ సమయంలో ఆయన ఆలోచనలు ఎలా నిండి ఉంటాయి? కీలకమైన ఈ సమయంలో యేసు ప్రాథమిక ఆవశ్యకతలు మన ఆలోచనా విధానం మీద ప్రభావం చూపుతాయి. మరణం సమీపమైయున్నదని మనం ఎరిగినప్పుడు ఏమి చేస్తాం?

## తప్పించుకోలేనిదాన్ని లేదనకు

## (మత్తయి 20:17-19; మార్కు 10:32-34; లూకా 18:31-34)

ఈ పాఠం ప్రారంభమందు, క్రీస్తును జనసమూహములును యెరికోకు సమీపంగా ఉన్నారు (మార్కు 10:46). వారు యెరికోకు తూర్పు భాగంలో ఉండి ఉండవచ్చు.

అంటే, యాత్రికులు యోర్దాను నదిని దాటే చోటుకు ఎగువ భాగమున ఉండవచ్చు.[2]

### వెనుకాడడం లేదు (మార్కు 10:32ఎ)

"వారు ప్రయాణమై, యెరూషలేమునకు వెళ్లుచుండిరి. యేసు వారికి ముందు నడుచుచుండగా వారు విస్మయమొందిరి, వెంబడించువారు భయపడిరి" (మార్కు 10:32ఎ).[3] మరల ఆయన కొరకు వేచియున్నా, వెనుకంజ వేయక క్రీస్తు నడిచిపోయారు, కాని ఆయన శిష్యులు వెనుకాడారు. అక్కడ అధికారులు ఆయనను సంహరించుటకు తమ్మును తాము అప్పగించుకొనియున్న సంగతి ఎరిగి యుండియు, ఆయన యెరూషలేము వెళ్ల వెనుకాడనందుకు వారు ఆశ్చర్యపడినట్టున్నారు (యోహాను 11:7, 8, 16, 47-54). ఆయన ప్రాణం కొరకు మాత్రమే కాదు తమ ప్రాణములకొరకును వారు భీతిచెంది యుండవచ్చు (యోహాను 11:16 చూడు).

### కంచెవేయడం లేదు[4] (మత్తయి 20:17-19; మార్కు10; 32బి-34; లూకా 18:31-34)

ప్రభువు తన పన్నిద్దరిని ప్రక్కకు తోడుకొని వెళ్లి, తనకొరకు ఏమి వేచియున్నదో ఆయన వారికి తెలిపెను. ప్రవచనాలు ప్రతి వివరములో నెరవేర్చబడుతున్న సంగతి తన శిష్యులు చూడగలిగినప్పుడు - ఆయన మరణం ఒక విపత్తుగా గాక, దేవుని సంకల్పము, ఆయన ఉద్దేశాలు నెరవేర్చబడుతున్నట్టు వారు చూస్తారేమోయని ఆయన నిరీక్షించి యుండవచ్చు.[5] ఆయన వారితో యిలాగున చెప్పారు:

> - ఇదిగో యెరూషలేమునకు వెళ్లుచున్నాము; అక్కడ మనుష్యకుమారుడు ప్రధానయాజకులకును, శాస్త్రులకును అప్పగింపబడును; వారాయనకు మరణ శిక్ష విధించి ఆయనను అపహాసించుటకును కొరడాలతో కొట్టుటకును సిలువవేయుటకును అన్యజనులకు ఆయనను అప్పగింతురు; మూడవ దినమున ఆయన మరల లేచును (మత్తయి 20:18, 19).

క్రీస్తు గతంలో తన మరణాన్ని గూర్చి మాట్లాడారు (మార్కు 8:31-33; 9:30-32[6]), కాని ఈసారి యింతకు ముందు యివ్వబడని వివరాలను ఆయన చేర్చారు:[7]

- ప్రధాన యాజకులకును శాస్త్రులకును "అప్పగింపబడును" - అంటే ఆయన ఒకనిచే "అప్పగింపబడతారని" సూచింపబడింది.
- ప్రధాన యాజకులును, శాస్త్రులును ఆయనకు మరణ శిక్షవిధించిన తరువాత, వారాయనను అన్యజనులకు (రోమీయులకు) అప్పగిస్తారు.
- ఆయన అపహసింపబడి కొరడాలతో కొట్టబడతారు.
- సిలువ మరణాన్ని ఆయన అనుభవిస్తారు.

సాధారణంగానే, మరణం అంతం కాదు, మూడవ దినమున ఆయన "లేచుననేది" నొక్కి చెప్పారు.[8] అంతే మామూలుగా, ఆయన ఏమి మాట్లాడుతున్నారో అపొస్తలులకు అర్థంకాలేదు: "వారు ఈ మాటలలో ఒకటైనను గ్రహింపలేదు" (లూకా 18:34; మార్కు 9:10, 32లను చూడు).[9]

## నీవు జీవించడంలో ఉద్దేశాన్ని ఎరిగియుండు

## (మత్తయి 20:20-28; మార్కు 10:35-45)

గతంలో, ప్రభువు తన మరణాన్ని గూర్చి ముందుగా తెలిపినప్పుడు, రాజ్యములో ఎవరు గొప్పవారో అనే తగవులు పడుతు ఆయన శిష్యులు గ్రహింపులేని స్థితిని ప్రదర్శించారు (మార్కు 9:31–34). ఈ సందర్భంలో కూడా ఆయన ఈ ప్రకటన చేసినప్పుడు ఆలాటి పరిస్థితియే ఏర్పడింది.

### ఉద్దేశం: సేవ చేయించుకొనుటకా?

రాజ్యములో అతి ముఖ్యమైన సింహాసనాలు తమకు ప్రసాదించమంటూ యాకోబు యోహానులు ప్రభువును సమీపించారు (మత్తయి 19:28 చూడు) – కుడివైపున ఒకడు ఎడమవైపున ఒకడు కూర్చోవాలట.[10] అలాటివి తన తండ్రి ప్రసాదిస్తారని ఆయన వారిని మెల్లగా మందలించారు.

యాకోబు యోహానులు చేసినది తక్కిన శిష్యులు చూచినప్పుడు. "ఆ యిద్దరు సహోదరులమీద" కోప పడ్డారు (మత్తయి 20:24). దీనిని గూర్చి ముందుగా ఆలోచింపక పోయినందుకు వారు కలవరపడియుండవచ్చు. ప్రాధాన్యత కొరకు వారు దెబ్బలాడు కొనడానికి మెస్సీయ రాజ్యపు స్వభావం వారు ఎరుగలేక పోవడమే హేతువైయుంది.[11]

### ఉద్దేశం: సేవచేయుట!

రాజ్యములో నిజమైన గొప్పతనం సేవ చేయించుకొనడంలో లేదు కాని సేవ చేయడంలోనే ఉందనే తన ఉపదేశాన్ని పెంచి తిరిగి చెప్పడానికి ప్రభువు ఈ సందర్భాన్ని వినియోగించుకున్నారు.[12] ఆయన తన్ను ఉదాహరణగా వారికి చూపించుకున్నారు: "మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును,[13] అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము ఇచ్చుటకును వచ్చెననెను" (మార్కు 10:45).

ఆయన ఎవరో, ఎందుకు ఆయన అవతరించారో క్రీస్తు ఎరిగినవారు గనుక పూర్ణమైన తీర్మానముతో తన మరణపు దిశగా పయనిస్తున్నారు.[14] తన శిష్యులకు కూడా ఈలాటి బలీయమైన ఉద్దేశము, పని ఉండాలని ఆయన కోరారు.

# దేవుని మహిమపరచునట్లు నడుచుకో
# (మత్తయి 20:29-34; మార్కు 10:46-52; లూకా 18:35-43)

ప్రభువును, జనులును యోర్దాను లోయగుండా నడిచి నదిని దాటి యూదయలో ప్రవేశించారు. అటు తరువాత ప్రాచీన పట్టణమైన యెరికో ఏడో, ఎన్నో మైళ్లు ఎక్కారు.[15] అప్పుడు సేవచేయడమనే దానికి ప్రాక్టికల్ ప్రదర్శననిచ్చి, ప్రభువు యిద్దరు అంధులకు చూపునిచ్చారు, మరియు కఠోరమైన ఒక పాపికి రక్షణ నిచ్చారు. ఇందులో మొదటిగా దాఖలు చేయబడింది గుడ్డివారి కథనం.[16]

### వాస్తవాలను పరిశీలించుట

సినాప్టిక్ గాస్పల్స్ అన్నిటిలో ఈ గుడ్డివారిని గూర్చిన సమాచారం దాఖలు చేయబడింది గాని వివరాలు వ్యత్యాసంగా యివ్వబడ్డాయి. ఉదాహరణకు, మత్తయి యిద్దరు అంధులు అని అంటాడు (మత్తయి 20:30). లూకా మార్కులు మాత్రం ఒక అంధునే ప్రస్తావించుతారు (మార్కు 10:46; లూకా 18:35). గదరేనీయుల దేశంలో దయ్యంపట్టినవారిని బాగుచేయుటను గూర్చి కూడా ఈలాటి పరిస్థితియే ఏర్పడింది.[17] సువార్త రచనలు వ్రాయబడే సమయానికి వారిలో ఒకడు బాగుగా ఎరుగబడినవాడై యుండవచ్చు, ఆ యిద్దరు అంధులలో ఒకని పేరు మార్కు మనకు తెలియజేస్తున్నాడు. అతడు "తీమయి కుమారుడగు" "బర్తిమయి" (మార్కు10:46).[18]

ఆ మనుష్యులు స్వస్థపరచబడిన ఖచ్చితమైన స్థలము విషయములో కూడా తేడాలున్నాయి. "ఆయన యెరికో పట్టణమునకు సమీపించినప్పుడు" అని లూకా అన్నాడు (లూకా 18:35). ఆయన "యెరికోనుండి బయలుదేరి వచ్చుచుండగా" అని మత్తయి మార్కులు అంటారు (మత్తయి 20:29; మార్కు 10:46). ప్రభువు యెరికోకు వెళ్లుతుండగా, ఆ గుడ్డివారు ప్రవేశ ద్వారము నొద్ద కూర్చున్నారు – అయితే, ఆయన ఎవరో వారు ఎరిగేలోగా, ఆయన పట్టణంలో ప్రవేశించారు. అప్పుడు వారు పట్టణానికి ఆ వైపునకు వచ్చారు. ఆయన యెరికో దాటిపోవుచున్నప్పుడు వారు బాగుపరచబడ్డారని ఒక వివరణ అంటుంది.[19] వివాదంలా ఉన్న దీనికి పూర్వ వ్యాఖ్యాన కర్తలు యిచ్చిన వివరణ యిది. ఇటీవల వచ్చిన వ్యాఖ్యానాలలో – రెండు "యెరికోలు" ఉన్నాయని, చారిత్రికమైన "పాత" యెరికో, "నూతన" యెరికో అనేవి ఆ రెండని ఆయన పాత (ప్రాచీన) యెరికోను విడిచివెళ్లేటప్పుడు ఆయన గుడ్డివారిని సంధించియుంటారని, నూతన యెరికో సమీపిస్తుండగా ఆయన వారిని బాగుచేశారని చెప్పబడింది. ఏలాగైనా, పరిష్కరించలేని సంఘర్షణలు ఈ మూడు సువార్త రచనలలో లేవు.[20]

### విశ్వాసము నొక్కి చెప్పబడింది

త్రోవ ప్రక్కన భిక్షమడుక్కునే స్థలాలలో ఆ యిద్దరు అంధులు కూర్చున్నారు (లూకా

18:35 చూడు). వెళ్లుతున్నది ఎవరోయని వారు విన్నప్పుడు, "ప్రభువా, దావీదు కుమారుడా, మమ్ము కరుణింపుమని కేకలు వేసిరి"[21] "ఊరకుండుడని జనులు వారిని గద్దించిరి గాని వారు – ప్రభువా, దావీదు కుమారుడా, మమ్ము కరుణింపుమని మరి బిగ్గరగా కేకవేసిరి" (మత్తయి 20:30, 31). ఆ మనుష్యులను ప్రభువు తన యొద్దకు పిలిచి (మార్కు 10:49)[22] "నేను మీకేమి చేయగోరుచున్నారని" అడిగారు (మత్తయి 20:32). "వారు ప్రభువా, మా కన్నులు తెరువవలెననిరి" (మత్తయి 20:33). బర్తిమయితో "–నీవు వెళ్లుము, నీ విశ్వాసము నిన్ను స్వస్థపరచెనని" ప్రభువు చెప్పారు (మార్కు 10:52; లూకా 18:42). స్వస్థపరచబడినవారికి ముందు విశ్వాసం అవసరంగా ఎల్లప్పుడు కోరబడలేదు,[23] అయితే అతనికి విశ్వాసమున్నట్టు ఈ సందర్భంలో ప్రస్తావించబడింది. నిజమైన విశ్వాసం యొక్క సజీవమైన స్వభావము ఈ సంఘటన యందు ఉదహరించ బడింది:

- విశ్వాసం ఒప్పుకొనబడింది ("దావీదు కుమారుడా").
- విశ్వాసం నిలకడగా ఉంది (జనులు నిరాశపరచబడ నిరాకరించింది).
- విశ్వాసము బదులు చేయబడింది (ప్రభువు పిలుపుకు).
- విశ్వాసం కోరబడింది.

ఈ జాబితాకు యింకా విషయాలు చేర్చవచ్చు. స్వస్థత జరిగినతోడనే, విశ్వాసము అభినందనను వ్యక్తపరచింది మరియు విశ్వాసము ప్రభువైన యేసును వెంబడించింది. "కాబట్టి యేసు కనికరపడి వారి కన్నులు ముట్టెను; వెంటనే వారు దృష్టిపొంది ఆయన వెంట వెళ్లిరి" (మత్తయి 20:34). జనులతోపాటు కలసి, వారు "దేవుని మహిమ పరచుచు; ఆయనను వెంబడించెను ప్రజలందరు అది చూచి, దేవునికి స్తోత్రము చేసిరి" (లూకా 18:43). తన తండ్రి మహిమపరచబడునట్లు ఎల్లప్పుడును క్రీస్తు ప్రభువు నడుచుకొన్నారు (యోహాను 17:4 చూడు).

## ఇతరులను గూర్చి కూడా ఆలోచించు
## (లూకా 19:1-10)[24]

విపత్తు దిజ్మండలముపై బ్రహ్మాండముగా కనబడుతున్నప్పుడు, మన ఆలోచనలు మనమీదనే కేంద్రీకరింపబడి ఉంటాయి. అయితే ప్రభువు వారి విషయంలో అది అలా జరుగలేదు. తన మనస్సులో ఎంతో ఉన్నప్పటికిని, యితరులను గూర్చి ఆలోచించుటలో ఆయన ప్రక్కకు తొలగలేదు. గుడ్డివారిని బాగుచేయడంలో యిది ప్రదర్శింపబడింది: సుంకరియైన జక్కయ్యను ఆయన రక్షించారు.

"పొట్టివాడైన ఈ మనుష్యుడు" ప్రభువును చూచుటకు ఒక చెట్టు ఎక్కిన సంగతిని చిన్న పిల్లలకు కూడా తెలుసు.[25] క్రీస్తు అతని యింటికి వెళ్లారు. ఆ విధంగా అతని జీవితము మార్చబడింది[26] "... నేడు ఈ యింటికి రక్షణ వచ్చియున్నది. నశించిన

దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను" (9, 10 వచనాలు).[27]

## ఉపదేశించు, ఉపదేశించు, ఉపదేశించు

## (లూకా 19:11-27)

తప్పు భావనలను దిద్దుతూ, సత్యముచే ఒప్పించ ప్రయత్నించుతూ కడవరకు, ప్రభువు బోధించినట్టు మనం కనుగొంటాం. రాజ్యమును గూర్చిన తప్పుడు భావనను దిద్దడానికిగాను, జక్కయ్య యింట[28] ప్రభువు గడిపిన కొద్ది సమయంలో, ఆయన మినాల ఉపమానాన్ని తెలియజేశారు.

**ఉపమానం**

ఉపమానంలో, ఒక రాజకుమారుడు – తన పదిమంది దాసులను పిలిచి వారికి పది మినాలనిచ్చి, నేను వచ్చువరకు "వ్యాపారము చేయుడని" వారితో చెప్పి ప్రయాణమై పోయాడు (13, 16, 18, 20 వచనాలు). మినా అంటే నూరు దేనారములకు సమానమైన ఒక గ్రీకు వెండి నాణెం.[29] నాలుగు నెలలలో ఒక సగటు మనిషి పనిచేసి సంపాదించ గలదాన్ని సూచిస్తుంది.[30] "రాజ కుమారుడొక రాజ్యం సంపాదించుకొని మరల రావలెనని దూర దేశమునకు ప్రయాణమై" వెళ్లాడు (12ఎ). తరువాత, విధేయులైన దాసులకు బహుమానం యివ్వడానికి గాను అవిధేయులై తిరుగుబాటు చేసిన దాసులను శిక్షించడానికి గాను అతడు తిరిగి వచ్చాడు. తలాంతులను గూర్చి కొద్దిదినాలు తరువాత ప్రభువు చెప్పిన ఉపమానంలాంటిదే యిది (మత్తయి 25:14–30),[31] అయితే దీనిలో కొంచెం వేరే విషయం నొక్కి చెప్పబడింది.

**ఉద్దేశం**

ఈ ఉపమానం యొక్క ప్రాథమిక ఉద్దేశం 11వ వచనంలో యివ్వబడింది: "(వారు ఈ మాటలు వినుచుండగా) తాను యెరూషలేమునకు సమీపమున ఉండుటవలనను, దేవుని రాజ్యము వెంటనే అగుపడునని వారు తలంచుటవలనను, ఆయన మరియొక ఉపమానము చెప్పెను." చనిపోవుటకు తాను యెరూషలేము వెళ్లుతున్నట్టు ప్రభువు పలికారు. అయితే వారు దానిని అంగీకరించడానికి సిద్ధపడియుండలేదు. ఆ జనసమూహముయొక్క ఉల్లాసంలో చిక్కుబడినవారై,[32] యెరూషలేమునకు ప్రభువు వెళ్లడంలోని ఉద్దేశం రాజ్యం స్థాపించడానికేనని వారు నమ్మారు. "రాజ్యం పొందడానికి రాజ కుమారుడు దూరదేశం వెళ్లాలనేది" ఈ ఉపమానంలోని ప్రధానమైన ఆలోచన యైయుంది. ఆ రాజకుమారుడు క్రీస్తే, "దూరదేశము" పరలోకం. తాను రాజుగా చేయబడక మునుపు క్రీస్తు చనిపోయి, మృతులలోనుండి లేపబడి, తండ్రి యొద్దకు ఆరోహణుడు కావలసియుంది (అపొ. 2:32, 33; ప్రకటన 3:21 కూడా చూడు).[33]

చట్టప్రకారం, ఉపమానం ఒక సత్యాన్ని ఉపదేశించడానికి చిత్రించబడింది. ఎలాగైన,

ఈ సందర్భంలో, ఈ ఉపమానంలో యింకా యితర పాఠాలు కూడా చేర్చబడ్డాయి:[34]

- క్రీస్తు శిష్యులకు యిందులో ఒక ప్రత్యేకమైన సవాలు చేర్చబడింది. ఆయన వెడలిపోయిన తరువాత వారు విరామం లేనివారై యుండాలి. ఆయన వారికి గొప్ప బాధ్యత అప్పగింపనైయున్నారు. ఏదో ఒకనాడు ఆయన వారిని మరల లెక్క అడుగుతారు (2 కొరింథీ. 4:17 చూడు).
- క్రీస్తు శత్రువులకు అది ప్రత్యేకమైన హెచ్చరిక నిచ్చింది: తన్ను నిరాకరించువారు కఠినంగా శిక్షించబడుదురు.

## ముగింపు

ప్రభువైన యేసు యెరికోను వదిలి, తన ప్రయాణంలో చివరి భాగానికి వచ్చి చేరుకొన్నారు. యెరికో నుండి పదిహేడు మైళ్లదూరం ఎక్కిపోవాలి (యెరికో సముద్ర ఉపరీతలానికి 1,200 అడుగులు దిగువగా ఉంది) ఆయన బేతనియ చేరుకొనడంతో మన తరువాత పాఠం ఆరంభమౌతుంది (యెరూషలేము 2,500 అడుగుల ఎత్తులో ఉంటుంది).

ఈ పాఠంలో సిలువకు ముందు చివరి కొద్ది దినాల్లో ఆయన జీవితమందు ఏ ఆలోచనలు ఆక్రమించాయో వాటిపై దృష్టి నిలిచింది. నీవు యింకా కొన్ని సంవత్సరాలు జీవించాలనే ప్లానులో ఉన్నావు గనుక ఈ పాఠం నీకు ఎక్కువగా వర్తించదనే భావం కలుగవచ్చు కాని మరణం “ఎప్పుడైనా రావచ్చునని” ఆలోచనగలవారు తలంచుతారు (హెబ్రీ. 9:27 చూడు) అన్ని వేళ్లల మనం ఎలా జీవించాలో క్రీస్తు ప్రభువు ప్రదర్శించారు:

- తప్పించుకో జాలనిదాన్ని లేదనవద్దు. మరణం ఏ సమయంలోనైనా రావచ్చుననే ఆలోచన జీవితాన్ని వేరైన దృక్పథంలో పెడుతుంది.
- జీవించడంలో నీ ఉద్దేశాన్ని ఎరిగియుండు. మనలో ప్రతి ఒక్కరం యిక్కడ ఏదో ఒక పనికి పెట్టబడియున్నాం. ఆ ఉద్దేశాన్ని గ్రహించితే జీవితం అర్థవంతమౌతుంది.
- దేవుడు నిరంతరం మహిమ పరచబడునట్టు మసలుకో. “మనుష్యులు మీ సత్క్రియలను చూచి పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు వారి యెదుట మీ వెలుగు ప్రకాశింపనియ్యుడి” (మత్తయి 5:16).
- ఇతరులను గూర్చి ఆలోచించు. తమ ఆలోచనలు తమచుట్టే కేంద్రికరించ బడినవారు ఈ గ్రహముపై అందరికంటే దౌర్భాగ్యులై యుంటారు.
- ఉపదేశించు, ఉపదేశించు, ఉపదేశించు. దేవుని వాక్య సత్యాలను పంచుకొనడానికి ప్రతి అవకాశాన్ని ఉపయోగించు.

నీవు మరొక వారం బ్రదికినా లేక మరొక శతాబ్దమే బ్రదికినా, భూమిమీద నీ “చివరి

గడియలు” యింతకంటే నీవు శ్రేష్ఠంగా గడపలేవు.

## నోట్సు

“మరణం పిలుస్తూ వచ్చినప్పుడు,” “మరణం మూలలో ఉన్నప్పుడు,” “మరణం నీ తలుపు తట్టినప్పుడు” అనే పేర్లు ఈ ప్రసంగానికి పెట్టవచ్చు. “ఈ జీవితానికి నీ గమ్యమేమి?” అనేది కూడా వినియోగింపవచ్చు. ప్రభువు జీవిత ఉద్దేశాన్ని గూర్చి ఈ పాఠంలో రెండు మహా గొప్ప ప్రతిపాదనలు జరిగాయి: (మత్తయి 20:28; లూకా 19:10). ఆయన భూమిమీద ఎందుకు ఉన్నారో ఈ రెండు సంఘటనలు ప్రదర్శిస్తాయి. మనం ఎందుకు ఉన్నట్టు?

యాకోబు యోహానుల విన్నపం మీద ప్రసంగించవచ్చు. “నీవు పెద్దవాడవయ్యాక ఏం చేస్తావు?” అనే తరువాత పాఠమును చూడు. గుడ్డివాడైన బర్తిమయి స్వస్థత అనేక ప్రసంగాలకు దారితీసింది. యెరూషలేములో బాగుపడిన గుడ్డివానినుండి కొన్ని విషయాలు ఏరుకోవచ్చు. “క్రీస్తు జీవితం 4లో” “నేను గుడ్డివాడనై యుండి యిప్పుడు చూచుచున్నాను’ ’ అనే పాఠాన్ని చూడు. జక్కయ్యపై ప్రసంగానికి “యజమానుని కలిసికో,” “ఓ చిన్నపాపి’ ’ అనే దాన్ని చూడు. మినాల పై ప్రసంగం పలువిధాలుగా ఉపయోగించవచ్చు. ‘‘Jesus Takes the Stew Out of Stewardship’’[35] అనే ప్రసంగాన్ని ఎర్ల్ పెరిన్స్ ఉపయోగించాడు. ‘‘ఈ డబ్బుతో వ్యాపారము చేయుము’’ అనే ప్రసంగాన్ని గృహనిర్వాహత్వం మీద చేయవచ్చు.

---

సూచనలు

[1]తరగతిలో ఈ విషయంపై చర్చించవచ్చు. [2]దేశ పటాన్ని చూడు. [3]మార్కు 10:32ఎలో వెంబడించిన జనులు వెవ్వేరైన జనులు కాకపోవచ్చు. ఒక వేళ వారు రెండు గుంపులనుకుంటే, పన్నిద్దరు ఒక గ్రూపు, పయనిస్తున్న యితర శిష్యులు మరొకగుంపు కావచ్చు. [4]ప్రభువు తనకు రాబోయే మరణాన్ని గూర్చి తేటగా మాట్లాడారు. అందులో కంచె లేదు. [5]యోహాను 12:16 వెలుగులో వారు సిలువను తరువాత చూడగలిగారు. [6]ఎన్ని సార్లు ప్రభువు తన మరణాన్ని గూర్చి మాట్లాడారనేది ముఖ్యం కాదు. (మత్తయి 17:12; లూకా 5:35; 9:22, 43–45; 12:50; 13:32, 33;17:25ల్లో) ప్రభువు దీన్ని సూచించారు. [7]Coffman ప్రాముఖ్యమైన ప్రత్యేకమైన వివరాలను పేర్కొన్నాడు (James Burton Coffman, *Commentary on the Gospel of Matthew* [Austin, Tex.: Firm Foundation Publishing House, 1968], 310-11). [8]మత్తయి “మూడవ దినమున” (మత్తయి 20:19) మార్కు “మూడు దిన ములకు” (మార్కు 8:31), లూకాలో “మూడవ దినమున” అనే ఉంది (లూకా 18:33). ఈ మాటలు అక్షరార్థంగా వ్యాఖ్యానం చేయకూడదనేది విదితం. (Orville E. Daniel, *A Harmony of the Four Gospels*, 2d ed. [Grand Rapids, Mich.: Baker Books, 1996], 143). “క్రీస్తు జీవితం, 4”ను, “క్రీస్తు జీవితం, 7లో,” “క్రీస్తు మృతినొందిన దినమేది” అనే పాఠమును చూడు. [9]“ఈ సంగతి వారికి మరుగుచేయబడెను” అని లూకా 18:34 అంటుంది. ముందుగా తమకు ఉన్న భావాలవలన దానిని వారు గ్రహించలేక పోవచ్చు. దీనిని అలా చెప్పడం జరిగింది. లూకా ఈలాటి భావనే 9:4లో ఉపయోగించాడు. “క్రీస్తు జీవితం, 4లో” ఈ చర్చను చూడు. [10]యాకోబు యోహానుల తల్లి కూడా ఈ విన్నపాన్ని చేసింది. “నీవు పెద్దవాడవయ్యాక ఏం చేస్తావు?” అనే పాఠమును చూడు.

[11]ఈ పోరాటం తిరిగి మేడగదిలోనికి వచ్చింది (లూకా 22:24). [12]“రాజ్యంలో గొప్ప వాడెవడు” అనే చర్చకు,

"క్రీస్తు జీవితం,4ను" చూడు. [13]"విమోచనా క్రయధనము" అనేది చర్చించబడింది. [14]జీవిత ఉద్దేశం కొరకు మరొక ప్రతిపాదన మత్తయి 9:13లో జరిగింది. మత్తయి 1:21; 1 తిమోతి 1:15లను కూడా చూడు. [15]దేశ పటము చూడు. యెరికో వర్ణనకొరకు "యాజమానుని కలిసికో"ను చూడు. [16]స్వస్థతయు, జక్కయ్య కథయు చెప్పినవాడు లూకా ఒక్కడే (లూకా 18:35; 19:1, 2). [17]"క్రీస్తు జీవితం, 3లో" చూడు. దీన్ని నేను చెప్పేటప్పుడు యిద్దరు గుడ్డివారి సంగతిని నేను మామూలుగా ఉపయోగిస్తాం. [18]"బర్" అంటే అరామిలో "కుమారుడు" అని. మార్కు రోమా పాఠకులకు వ్రాసియుండవచ్చు. యూదేతరులకు ఆ పదాన్ని అతడు పరిచయం చేస్తున్నాడు. [19]క్రీస్తు ప్రభువు కంటె ముందుగా వారు పట్టణం ఆ వైపుకు వచ్చియుండవచ్చు. ఎందు కంటే పట్టణంలో ఆయన కొంచెంసేపు ఆగారు (జక్కయ్య యింట). [20]సమస్యలా కన్పించే దాన్ని కల్వర్ ఏడు విధాలుగా వివరించాడు (Robert Duncan Culver, *The Life of Christ* [Grand Rapids, Mich.: Baker Book House, 1976], 212-13).

[21]మెస్సీయను "దావీదు కుమారుడు" అని ప్రజలు చూచించారు. ఈ విధంగా ఆ అంధులు యేసునందు తమ విశ్వాసాన్ని వ్యక్తపరచారు. [22]బర్తిమయి తన "బట్టను పారవేసి" అనే వివరమును మార్కు యిస్తున్నాడు (మార్కు 10:50). బిక్షగాని ఆస్తిలో సగం ఆ బట్టయే కావచ్చు, అతడు తన దృష్టిని దానికంటే విలువైనదిగా ఎంచాడు. దానిని అతడు పడవేసాడు ఎందుకంటే జనసమూహంలో గుండా ప్రభువునొద్దకు రావడానికి అది ఆటంకం కలిగించియుండవచ్చు. (J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* (Cincinnati: Standard Publishing Co., 1914), 560-61). క్రీస్తునొద్దకు చేరడానికి మనం కూడా పారవేయవలసినవి ఉంటాయని సువార్తికులంటారు (హెబ్రీ. 12:1 చూడు). [23]మార్కు 2లోని పక్షవాయువుగల వానికి విశ్వాసమున్నట్టు సూచన లేదా? తప్పక చనిపోయిన వారికి విశ్వాసం లేదు – జీవింపజేయబడడానికి. [24]బలహీనులను, అవసరతలో ఉన్నవారిని, సమాజంలో తృణీకరింపబడినవారిని ఎక్కువగా ఎత్తిచూపింది లూకాయే. [25]జక్కయ్యను గురించి పాట పిల్లలకు కూడ పరిచయమే. [26]లూకాలో యౌవనుడైన ధనవంతుని కథ వెంట జక్కయ కథవచ్చింది (లూకా 19:1–10; 18:18–27) ఒంటె బెజ్జములో గుండ ఎలాగు దూరుతుందో (18:25) లూకా ఉదహరించాడు. [27]లూకా 19:10, మార్కు 10:45 ప్రక్కనే మరొక ఉద్దేశాన్ని తెలిపే లేఖనమైయుంది. [28]దీన్ని మినాల ఉపమానమే అని తెలుగు అంటుంది. [29]ముందుగా గమనించినట్టే దేనారమంటే, ఒక కూలివానికి దినపు కూలి (మత్తయి 20:2 చూడు). [30]10 పట్టణాలమీద దాసుడు యజమానుడుగా చేయడంతో పోల్చితే మినా చిన్నదే.